**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 24 జనవరి 2025 పేజీలు : 4 వేల : 2.00



## భక్తులతో కిక్కిరిసిన మన్యంకొండ క్షేత్రం




పేదల తిరుపతిగా పేరుగాంచిన రూరల్ మండలంలోని మన్యంకొండ క్షేత్రం భక్తులతో కిక్కిరిసి పోయింది. జాతర కావటంతో వారం రోజులుగా మహారాష్ట్ర, కర్నాటక, ఏపీతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు.స్వామి దర్శనం కోసం వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ముందుగా కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం మట్టి కుండల్లో దాసంగాలు పెట్టారు. పచ్చి పులుసు, అన్నం నైవేద్యంగా సమర్పించారు. తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ, ఎండోమెంట్ ఆఫీసర్లు ఏర్పాట్లు చేశారు.


## కూరగాయల్లో ప్రమాదకర బ్యాక్టీరియా

### యాంటీబయాటిక్స్ అవశేషాలు మరీ ఎక్కువ




ఆకు కూరలు, కూరగాయల్లోనూ ప్రమాదకరమైన బ్యాక్టీరియాలు, యాంటీబయాటిక్స్?ఆనవాళ్లు ఉన్నట్టు ఇండియన్ కౌన్సిల్ ఫర్‌మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) స్టడీలో తేలింది.మన కడుపులో ఉండే ప్రమాదకరమైన ఈకొలి రకం బ్యాక్టీరియాలతో పాటు పలు యాంటీబయాటిక్స్ అవశేషాలూ ఉన్నట్టు వెల్లడైంది. మధ్యప్రదేశ్‌లోని ఐసీఎంఆర్‌అనుబంధ సంస్థ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఎన్విరాన్మెంటల్ హెల్త్, రాజస్థాన్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, హర్యానాలోని అగ్రికల్చర్?యూనివర్సిటీలు సంయుక్తంగా చేసిన స్టడీలో ఈ విషయాలన్నీ వెల్లడయ్యాయి. టమాట, పచ్చి మిర్చి, క్యారెట్, దోస, ర్యాడిష్, పాలకూర, మెంతికూర, కొత్తిమీర, పుదీనా, ఉల్లిపోచలు, క్యాబేజీ వంటి వాటిల్లో యాంటీబయాటిక్స్, ఈకొలై బ్యాక్టీరియాల ఆనవాళ్లు ఉన్నట్టు సైంటిస్టులు గుర్తించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 1,780 శాంపిళ్లను సేకరించి.. వాటిలో ఉన్న బ్యాక్టీరియాల ప్రమాదస్థాయి, డ్రగ్ రెసిస్టెన్స్, యాంటీబయాటిక్స్‌అవశేషాలపై స్టడీ చేశారు. మన మూత్రనాళ వ్యవస్థను డ్యామేజ్?చేసే యూరోపాథోజెనిక్?ఈకొలై స్ట్రెయిన్స్ తో పాటు ఒంటిని సెప్టిక్‌చేసే సెప్టిసీమియా ఈకొలై స్ట్రెయిన్స్?ఉన్నట్టు నిర్ధారించారు. ఈ బ్యాక్టీరియా స్ట్రెయిన్లు ఉన్న కూరగాయలను తింటే మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, బ్లడ్ ఇన్ఫెక్షన్లు వస్తాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణ ఉపాధ్యాయుడికి మోదీ ప్రశంస




తెలంగాణలో ఓ ఉపాధ్యాయుడి కృషిని ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించారు.కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీని వినియోగించుకొని దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో ఏటా పురోగతి సాధిస్తున్నామన్నారు. ఇస్రో 100వ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తిచేయడం దేశానికే గర్వకారణం అని కొనియాడారు. ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన కీ బాత్'లో మోదీ మాట్లాడారు. 'ఇటీవల ఏఐ సదస్సులో పాల్గొనేందుకు పారిస్ వెళ్లాను. ఏఐలో భారత్ సాధించిన పురోగతిని ప్రపంచం ప్రశంసించింది. తాజాగా తెలంగాణ ఆదిలాబాద్ లోని సర్కాస్ స్కూల్స్ లో పనిచేసే ఉపాధ్యాయుడు తొడసం కైలాష్ గిరిజన భాషలను పరిరక్షించడంలో మాకు సాయం చేశారు. ఏఐ సాధనాలను ఉపయోగించి కొలామి భాషలో పాటను కంపోజ్ చేశారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి జీవితాల్లో స్ఫూర్తి నింపేందుకు ఒక రోజు తన సోషల్ మీడియా ఖాతాను వారికే అంకిత చేస్తం..' అని మోదీ తెలిపారు.

## ఘనంగా మహా కుంభాభిషేకం

### సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరు





యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యారు.ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులు పంచకుండాత్మక మహా పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం వారు అంతరాలయం మాడ వీధుల్లోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు, వామనామలై పీఠాధిపతి సూచనల మేరకు సీఎం రేవంత్ రెడ్డి దంపతులు స్వర్ణమయ పంచతల విమాన గోపురం వద్ద ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు.మహా కుంభాభిషేకం, సంప్రోక్షణ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య భక్తి శ్రద్ధలతో కూడిన వాతావరణం నెలకొంది. భక్తులు భారీగా తరలిరావడంతో ఈ మహా కుంభాభిషేకం కార్యక్రమం యాదాద్రి ఆలయ మహిమను మరింత పెంచనుంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదం

### లోపలికి వెళ్లడానికి ప్రయత్నాలు



నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంటలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదం రాష్ట్ర వ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది.టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులు సురక్షితంగా తిరిగి వస్తారా లేదా అనే టెన్షన్ అందరిలోనూ నెలకొంది. ప్రస్తుతం టన్నెల్ వద్ద సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు లు నిత్యం పరిస్థితి పరిశీలిస్తున్నారు. తాజాగా కాంట్రాక్టర్ ఏజెన్సీలు, రెస్క్యూ సిబ్బందితో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తాజా పరిస్థితిని అధికారులు మంత్రికి వివరించారు. కొండపైనుంచి టన్నెల్ లోనికి చేరుకోవాలంటే 400 మీటర్లు తవ్వాల్సి ఉంటుందని చెప్పారు. అలా జరిగితే టన్నెల్‌లోనికి చేరుకునే అవకాశం ఉంటుందని అన్నారు. కాగా, అంతకుమందు.11 కి.మీ వరకు లోకో ట్రైన్‌లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సొరంగం లోనికి వెళ్లాయి. రెండు వైపులా పూర్తిగా మట్టి, బురద నిండిపోయాయి. అయినా.. ఎంతో కష్టపడి టీబీఎం ముందు వైపునకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. నీరు, మట్టి, బురద తోడేవరకు చిక్కుకున్న వారిని బయటకు తీయలేని పరిస్థితి నెలకొందని తెలిపాయి. ఫ్లై కెమెరాతో లోపల దృశ్యాలను చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. సాంకేతిక మిషనరీతో లోపలికి వెళ్లాలని ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు చెబుతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలతో మరోసారి లోపలికి వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

# సర్వ మతాల సారం మనిషి మనుగడకే



**జహీరాబాద్, ఫిబ్రవరి 23 (మన వార్త):** సర్వ మతాల సారం ఒక్కటైనప్పటికి మనిషి స్వార్థంతో చేస్తున్న తప్పుడు పనుల వలన సమాజంలో శాంతి కరువైందని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కె మాణిక్ రావు అన్నారు. మస్జిద్ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టి మత సామరస్యాన్ని, మానవ బాధ్యతలను తెలియజేయడం అభినందనీయమని అన్నారు. జహీరాబాద్ పట్టణం మూసానగర్ లో గల రుఖయ్యా మస్జిద్ లో జాతీయ సమైక్యత, మత సామరాస్యం పై ప్రచార కార్యక్రమం జరిగింది. మస్జిద్ హాల్ లో నీతి వాక్యాలతో ఉన్న పోస్టర్లను అలంకరించారు. పోస్టర్లలో ఉన్న మత సందేశాల సారాంశాన్ని ఇస్లాం మత బోధకులు సందర్శకులకు వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, కవి, గాయకులు రాంచందర్ భీంవంశి, అంబేద్కర్ కో ఆపరేటీవ్ సొసైటి ఛైర్మన్ రాంతీర్థం నర్సింలు, అబ్దుల్ హై, రాంతీర్థం ఉపాధ్యాయులు, మస్జిద్ నిర్వాహకులు ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ వ్యక్తులు విద్యా వ్యవస్థను బాగు చెయ్యలేరు

**–సంకినేని మధుసూదన్ రావు ఎమ్మెల్సీ అభ్యర్థి...**




**జహీరాబాద్, ఫిబ్రవరి 23 (మన వార్తా):** కార్పొరేట్ వ్యాపార వ్యక్తులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను బాగు చేయలేరని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన్ రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలో ఆదివారం జరిగిన ఎస్జీటీయు ఆత్మీయసమ్మేళనంలో ఎస్జీటీయు వ్యవస్థాపకులు మధుసూదన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్య వ్యవస్థ వచ్చి ప్రభుత్వ విద్యా వ్యవస్థను భూస్థాపితం చెయ్యడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను మెరుగుపరచడానికి తాను పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎస్జీటీయు పూర్తి సంఘం తీర్మానంతో తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలే కాకుండా, ప్రవేటు రంగంలో ఉన్న పట్టభద్రుల, న్యాయవాదుల, వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రాథమిక విద్యావ్యవస్థ పూర్తిగా నిరు గారిపోతుందని, తాను ఎమ్మెల్సీ గా గెలిస్తే ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యయుడితో పాటు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి 20 శాతం నిధులు కేటాయించాలని, సీపీస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలుకు ఉద్యమిస్తామన్నారు. సర్వశిక్షా అభియాన్ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం స్కేలుకు శాసన మండలిలో ప్రశ్నించే గొంతుకగా పోరాడుతామన్నారు. పెద్దల సభలో సమాజ అభివృద్ధిని కోరే విద్యావంతుల కరువై, కార్పొరేట్ వ్యక్తులు రాజ్యమేలుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీపీఎఫ్, ఫీఆర్సి, పదవి విరమణ తదితర పెండింగ్ బిల్లుల విడుదలకు కృషి చేస్తానన్నారు. నిజాయితీగా సమాజ సేవ చేసే వారు ఎవరో, వ్యాపారంగా భావించి ఎన్నికల్లో ఎవరు పోటీ చేస్తున్నారో ఓటర్లు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్జీటీయు జిల్లా అధ్యక్షులు, ఆకుల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు షకీల్ అహ్మద్, నాయకులు మహిపాల్ రెడ్డి, శివశంకర్, యూసబ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

**–ప్రణవ్...**



**జమ్మికుంట, ఫిబ్రవరి 23( మన వార్త ప్రతినిధి):** ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటరును ఓటు వేసేలా చూడాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మీడియాతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాలకు సంభందించిన ముఖ్యమైన ఎన్నిక అని నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మెజారిటీ ఇవ్వాలని కోరారు.రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు చెపిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ బలోపేతం చేస్తే,బీజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు.నిరుద్యోగులతో పాటు 317 జీవోలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్ విషయంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు.ప్రభుత్వ,ప్రయివేటు రంగాల్లో ఉద్యోగకల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని,ఇటీవల దావోస్ పర్యటనలో లక్షా డెబ్బై వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని దీనిద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయనీ తెలిపారు.సోమవారం జరిగే పట్టభద్రుల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ ఎన్నికలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి హుజురాబాద్ నుండి మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న సాధారణ రైతు వెంకటయ్య



**ఫిబ్రవరి 23 మన వార్త ప్రతినిధి**

పోచమ్మ తల్లి దేవాలయం ఈదమ్మ తల్లి దేవాలయంశ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయను తన సొంత ఖర్చుతో నిర్మించిన వెంకటయ్య.రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం కలకొండ గ్రామం లో పోచమ్మ అమ్మవారి కల్యాణం ఈదమ్మ అమ్మవారికి బోనాలు చెన్నకేశవస్వామి వారికి బండ్లు తిరుగుట అఖండ అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు దేవాలయాల నిర్మాణ పునప్రతిష్ట ధర్మకర్త చింతపల్లి వెంకటయ్య గౌడ్ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణానికి 40 లక్షలు ఖర్చు అయిందని ఆ ఖర్చంత తాను ఒక్కడే పెట్టుకున్నట్టుతెలియజేశారు. కలకొండ గ్రామంలో దేవాలయాలు పారుపడిపోవడంతో మనసు చలించి పోయిన నేను దేవాలయాల ప్రతిష్టాపనకు శ్రీకారం చుట్టానని అన్నారు గ్రామంలో ప్రతి ఒక్కరు ఇదేవిధంగా దైవచింతనతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోసత్యనారాయణ శశివర్ధన్ మల్లేష్ గౌడ్ సుమన్ గౌడ్ హనుమంత్ రెడ్డి మల్లేష్ నరసింహ గౌడ్ వెంకట్ రెడ్డి హనుమంతు వెంకటయ్య మల్లేష్ మాజీ సర్పంచులు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రంగంలోకి సబ్బని వెంకట్..



**–పట్టభద్రుల తో రహస్య సమావేశం...**

**–వెంకట్ కదలికలపై బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థుల నిఘా...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 23( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర ఉమ్మడి జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎన్నికకు సంబంధించిన పోలింగ్ జరగడానికి కేవలం 100 గంటల సమయం మాత్రమే ఉన్న తరుణంలో ప్రముఖ సామాజికవేత్త.. రాజకీయ విశ్లేషకులు... జెన్ ప్యాక్ అనే మల్టీ నేషనల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేస్తున్న సబ్బని వెంకట్ ఆదివారం రంగంలోకి దిగడం చర్చనీయాంశంగా తయారైంది. గత కొద్దిరోజులుగా హైదరాబాదులో ఉద్యోగరీత్యా బిజీబిజీగా ఉంటున్న వెంకట్ తన స్వగ్రామమైన హుజురాబాద్ మండలం సిరిసపల్లి గ్రామానికి ఆదివారం మధ్యాహ్నం హుటాహుటిన తరలి రావడం వెనుక కారణాలు ఏమై ఉంటాయో అర్థం కావడం లేదని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. తన పర్యటనకు ముందే అందుబాటులో ఉన్న పట్టభద్రులందరినీ అప్రమత్తం చేసిన వెంకట్ ఆదివారం రాత్రి ఒక రహస్య సమావేశంలో మూడు గంటల పాటు వారితో చర్చలు జరిపినట్లు తెలిసింది. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట, ఇల్లంతకుంట వీణవంక హుజురాబాద్, కమలాపూర్, వావిలాల, చల్లూరు, శంకరపట్నం, మానకొండూర్, సుల్తానాబాద్ తదితర ప్రాంతాల నుండి వెంకట్ అనుచరులుగా గుర్తింపు పొందిన పట్టభద్రులు ఈ రహస్య సమావేశంలో పాల్గొన్నట్లు సమాచారం. పైన పేర్కొన్న మండలాలకు సంబంధించిన మెజారిటీ పట్టభద్రుల ఓట్లను సంపాదించుకోవాలని గత రెండు మూడు వారాలుగా బిజెపి కాంగ్రెస్ పార్టీలు వేర్వేరుగా విశ్వ ప్రయత్నాలు చేస్తున్న విషయం పాఠకులకు విధితమే.భారతీయ జనతా పార్టీకి నష్టం కలిగించడం కోసం వెంకట్ ను అధికార కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దించిందా లేక కేంద్ర బిజెపి మంత్రులు తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం వెంకట్ ను ఈ కీలక సమయంలో సద్వినియోగం చేసుకోవాలని భావించి ఆయనను అనూహ్యంగా రంగంలోకి దించిందా అనే విషయం తేలాల్సి ఉంది. గత సంవత్సర కాలంగా హుజురాబాద్ పాత తాలూకాను కేంద్ర బిందువుగా చేసుకొని అనేక సామాజిక కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తుండడం.ఆ తర్వాత కొద్దిసేపటికే తాను వెళ్లడం లేదని.ఎన్నికలు జరిగే ఈ నాలుగు రోజులపాటు తాను హుజురాబాద్ నియోజకవర్గం.కరీంనగర్ జిల్లాలోనే ఉంటానని,27వ తేదీ గురువారం సాయంత్రం పోలింగ్ ముగిసిన తర్వాత తాను తిరిగి హైదరాబాద్ వెళ్ళిపోతానని సబ్బని వెంకట్ స్పష్టం చేయడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కిందని చెప్పక తప్పదు. ప్రధాన పార్టీలలో ఏదో ఒక పార్టీని వెంకట్ తెర వెనుక బలపరుస్తున్నాడా లేక ఇండిపెండెంట్ అభ్యర్థులలో బెస్ట్ పర్సన్ ను.గుర్తించి అతడి వైపు మొగ్గుచూపుతున్నాడా అనే విషయం ఎన్నికల నాటికి లేదా పోలింగ్ తర్వాత నైనా తెలుస్తుందని ఎవరికి వారు సర్దిపుచ్చుకుంటున్నారు. మొత్తంగా చూస్తే పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సమయంలో వెంకట్ హుజరాబాద్ లో అడుగు పెట్టడం.ఆ మరుక్షణమే తన బలగమైన పట్టభద్రులతో రహస్య సమావేశం నిర్వహించడం... పనిలోపనిగా పోలింగ్ ముగిసే వరకు తాను స్థానికంగానే ఉంటానని తన శ్రేణులకు మరి మరి చెప్పడం వెనుక ఆయన ఆంతర్యం ఏమిటో ఎవరికి అంతుచిక్కడంలేదనే వ్యాఖ్యానాలు వినబడుతున్నాయి. మరోవైపు ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా ఈ విషయంలో తగిన సమాచారం రాబట్టడానికి రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.

# బోయినిపల్లి లో ఘనంగా సంత్ గాడ్గే బాబా 80వ జయంతి వేడుకలు



**వేములవాడ ఫిబ్రవరి 23 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పెల్లి మండల కేంద్రంలో ఈరోజు సంత్ గాడ్గే బాబా 80 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మైలారం మహేష్, గంగిపల్లి స్వామి,సంత్ గాడ్గే బాబా గురించి మాట్లాడుతూ అయన దేబుజీ ఝింగ్రా జనోర్కర్ (ఫిబ్రవరి 23, 1876 – డిసెంబర్ 20, 1956), సంత్ గాడ్గే మహారాజ్ లేదా గాడ్గే బాబాగా ప్రసిద్ధి చెందిన ఆయన, ఒక సాధువు, సంచారి భిక్షువు, మహారాష్ట్ర అంతటా తన శిష్యుల సహాయంతో వారపు ఉత్సవాలు నిర్వహించేవారు. భారతదేశంలోని గ్రామాల కోసం ఆయన చేసిన సంస్కరణలు మరియు దార్శనికతలు ఇప్పటికీ వివిధ రాజకీయ పార్టీలు మరియు ప్రభుత్వేతర సంస్థలకు ప్రేరణనిస్తాయి.మహారాజ్ మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని షెడ్గావ్ గ్రామంలో ఒక బట్టల వ్యాపారి కుటుంబంలో జన్మించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా, ఆయన తలపై తినే పాత్రను తలపై పెట్టుకుని, తన ట్రేడ్ మార్క్ చీపురును పట్టుకుని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ప్రయాణించారు. ఒక గ్రామంలోకి ప్రవేశించిన వెంటనే, ఆయన గ్రామంలోని కాలువలు మరియు రోడ్లను శుభ్రం చేయడం ప్రారంభించేవాడు. తన పని పూర్తయ్యే వరకు వారి అభినందనలకు వేచి ఉండాలని కూడా ఆయన గ్రామ పౌరులకు చెప్పారు. ప్రతి గ్రామస్తులు అతనికి డబ్బు ఇచ్చారు. ఈ డబ్బు నుండి మహారాజ్ విద్యాసంస్థలు, ధర్మశాలలు, ఆసుపత్రులు మరియు జంతు ఆశ్రమాలను నిర్మించాడు. ఆయన తన ఉపన్యాసాలను 'కీర్తనలు" రూపంలో నిర్వహించారు, దీనిలో ఆయన మానవత్వానికి సేవ మరియు కరుణ వంటి విలువలను నొక్కిచెప్పారు. తన కీర్తనల సమయంలో ఆయన ప్రజలకు అంధ విశ్వాసాలు మరియు ఆచారాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించేవాడు. ఆయన తన ఉపన్యాసాలలో సాధువు కబీర్ దోహాలను ఉపయోగించాడు.మతపరమైన ఆచారాలలో భాగంగా జంతు బలిని ఆపమని ఆయన ప్రజలను ప్రోత్సహించారు మరియు మద్యం దుర్వినియోగం వంటి దుర్గుణాలకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. ఆయన బోధించిన విలువలను రూపొందించడానికి ప్రయత్నించారు: కష్టపడి పనిచేయడం, సరళమైన జీవనం మరియు పేదలకు నిస్వార్థ సేవ. ఈ మార్గాన్ని అనుసరించడానికి ఆయన తన కుటుంబాన్ని కుటుంబాన (భార్య మరియు 3 పిల్లలు) విడిచిపెట్టారు. మహారాజ్ ఆధ్యాత్మిక గురువు మెహర్ బాబాను చాలాసార్లు కలిశారు. మహారాజ్ తనకు ఇష్టమైన సాధువులలో ఒకరని మరియు మహారాజ్ అరవ స్పృహలో ఉన్నారని మెహర్ బాబా సూచించారు. మహారాజ్ మెహర్ బాబాను భారతదేశంలోని సంధర్పూర్కు ఆహ్వానించారు మరియు 1954 నవంబర్ 6న వేలాది మంది ప్రజలు మహారాజ్ మరియు మెహర్ బాబా దర్శనం చేసుకున్నారు.ప్రస్తుతం ఆయన నిర్మించిన దాదాపు అన్ని సంస్థలు బాగా పనిచేస్తున్నాయి. డిసెంబర్ 20, 1956న మహా సాధువు ఈ మర్త్య ప్రపంచాన్ని విడిచిపెట్టాడు. ఆయన నిష్క్రమించి చాలా సంవత్సరాలు గడిచినప్పటికీ, ఆయనకు చాలా మంది అనుచరులు ఉన్నారు. మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన పేరు మీద గ్రామ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. అమరావతి విశ్వవిద్యాలయాన్ని సంత్ గాడ్గే బాబా విశ్వవిద్యాలయంగా పేరు మార్చారు.అన్నారు. ఈ కార్యక్రమం లో మైలారం మహేష్,గంగ్గిపెల్లి స్వామి కుమార్, మైలారం శ్రీరామ్, మైలారం, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా 149 వ జయంతి వేడుకలు




**–వేములవాడలోని బీసీ సాధికారత సంఘం కార్యాలయంలో కార్యక్రమం...**

**–చిత్రపటానికి నివాళులు అర్పించిన డాక్టర్ కొండ దేవయ్య, పొలాస నరేందర్...**

**వేములవాడ ఫిబ్రవరి 23 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

స్వచ్ఛ భారత్ పితామహులు శ్రీ సంత్ గాడ్గే బాబా 149 వ జయంతి వేడుకలు రూరల్ మండల రజక సంఘం ఆధ్వర్యంలో ,వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బీసి సాధికారిత సంఘం నేతలు, రజక సంఘం నేతలు పలువురు సంత్ బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ స్ఫూర్తికి మూలపురుషుడు సంత్ బాబాగారని,ఆయన 149 వ జయంతి జరుపుకోవడం చాలా సంతోషమన్నారు.మహారాష్ట్రలో ఒక రజక కుటుంబంలో జన్మించి, జీవితాంతం చీపురుతో వీధుల్లోని రోడ్లను ఊడ్చి పరిశుభ్రం చేసేవారని,29 సం!!వయసులోనే భార్య,పిల్లలకు దూరమై చనిపోయేంత వరకు రోడ్లను శుభ్రపరుస్తూ పరిశుభ్రత గురించి ప్రచారం చేసిని గొప్ప వ్యక్తి అని ,అంటరాని తనం గురించి అలుపెరగని పోరాటం చేశారని కొండ దేవయ్య అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్ మాట్లాడుతూ సంత్ బాబా మానవ సేవే మాధవ సేవ అని,ప్రతివాడికీ అన్నం,నీరు,దుస్తులు, గూడు,నీడ,కల్పించడం రోగులపట్ల శ్రద్ధ, నిరు పేద పిల్లలకు చదువు,జంతువుల మీద ,పక్షుల మీద ప్రేమ,ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం సంత్ బాబా గారి సుత్రాలని పోలాస నరేందర్ అన్నారు.కుష్టు రోగులకు సేవ చేశాడని ,మూఢ నమ్మకాలు ఎదిరించి పోరాడాడని,ఆదే ఆయన నమ్మిన ధర్మం, లక్ష్యం,ధ్యేయం అన్నారు.సంత్ బాబా రజక కులంలో పుట్టడం మా జాతికే గర్వకారణమని,సంత్ బాబా విద్యను అభ్యసించ కున్నప్పటికి ,బడుగు వర్గాల పిల్లలు చదువుకొరకు తపన పడ్డాడని బీసీ సాధికారిత సంఘం వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు,రజక సంఘం నేత లింగంపల్లి దేవయ్య అన్నారు.బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చేంద్దాలంటే చదువు ఒక్కటే మార్గమని బావించి ,కొన్ని పాఠశాలలు కట్టించాడని దేవయ్య అన్నారు.సంత్ బాబా సంఘ సంస్కర్త అని,అంటరాని తనంపై పోరాడిన వ్యక్తి అని,సమాజ సేవకుడని,ఆయన జీవిత చరిత్ర పాఠ్యాంశంలో చేర్చాలని,ఆయనకు భారత రత్న పురస్కారం ఇవ్వాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను లింగంపల్లి దేవయ్య కోరారు.ముద్దాం తిరుపతి అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి,ఆర్ది తిరుపతి అర్బన్ రజక సంఘం అధ్యక్షులు, కాసర్ల శ్రీనివాస్ రూరల్ మండల రజక సంఘం కోశాధికారి, మండల రజక సంఘం కార్యవర్గ సభ్యులు లింగంపల్లి రాజయ్య, అంజయ్య,మల్లేశం మల్లవ్వ ,సురవ్వల తో పాటుగా బీసీ నేతలు కుంభం రవి,బుర్గుపెల్లి రామస్వామి, అన్నారపు ఇస్తారీ,బురుగుగడ్డ శ్రీనివాస్, చందనం సత్యనారాయణ,ఉయ్యాల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో బాధ్యతలు చేపట్టిన మహాశివరాత్రి ఫెస్టివల్ కమిటీ



**వేములవాడ ఫిబ్రవరి 23 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
ఈ నెల 25 నుండి 27 వరకు వేములవాడ రాజన్న ఆలయంలో వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా తేదీ 23 నుండి 28 వరకు జాతర విజయవంతం గా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫెస్టివల్ కమిటీని నియామకం చేసినది,ఈ నేపథ్యంలో ఈరోజు 29 మందితో కూడిన ఫెస్టివల్ కమిటీ సభ్యులు స్వామి వారిని దర్శించుకొని ఆదివారం రోజున బాధ్యతలు చేపట్టిన అనంతరం చైర్మన్ గెస్ట్ హౌస్ లో ఈఓ కె.వినోద్ రెడ్డి అధ్యక్షతన సమావేశంలో జాతర కు విచ్చేయు భక్తుల సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో అనుముల చంద్రం, వడ్డేపల్లి వెంకటరమణ,కే.రాజిరెడ్డి,సి.విజయలక్ష్మి, సాగరం వెంకటస్వామి,పాత సత్యలక్ష్మీ,కూరగాయల కొమురయ్య,సంద్రగిరి శ్రీనివాస్,నాంపల్లి శ్రీనివాస్, పులి రాంబాబు, తూము సంతోష్ ,వకులాభరణం శ్రీనివాస్ ,పిల్లి కనకయ్య,సంగ స్వామి ,జగన్మోహన్ రెడ్డి , చేపూరి గంగయ్య ,చింతపటి రామస్వామి ,కాయతి నాగరాజు ,తొట్ల అంజయ్య ,ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ధర్న మల్లేశం ,ఒలిమినేని నిత్యానందరావు ,గొట్టే ప్రభాకర్ ,బుస్సా దశరథం,తాటికొండ పవన్, ముప్పిడి శ్రీధర్, సుగూరి లక్ష్మి , తోట లహరి.. పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన మండల నాయకులు



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ పర్శ ప్రవీణ్ కుమార్ అనే బాధితునికి మంజూరైన సిఎంఆర్ చెక్కును మండల అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి ఆదివారం రోజున 50వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును పంపిణీ చేశారు.రాఘవరెడ్డి మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి.రాఘవరెడ్డికి గ్రామ కార్యకర్తలకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,డైరెక్టర్ మచ్చ రాజేశం,మండల నాయకులు జమీన్ అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేత



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని తెనుగువాండ్లపల్లె పాడిరైతు గొడుగు రాజమల్లయ్య-లక్ష్మీ కూతురు రవళి వివాహానికి ఆదివారం రోజున పుస్తేమట్టెలు అందజేసిన కరీంనగర్ డెయిరీ సూపర్వైజర్ గుర్రం సతీష్ రెడ్డి.ఈ సందర్భంగా గుర్రం సతీష్ రెడ్డి మాట్లాడుతు కరీంనగర్ డెయిరీ రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తే మట్టెలు అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు ఏం.బాలమల్లు,కార్యదర్శి నవీన్, రెట్కుతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )** ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామంలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారి సహకారంతో మండల అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రోజున లక్ష 18వేల రూపాయలు గల చెక్కులను అందజేశారు.సాయి చరణ్ 82వేలు,నక్క లింగం 14వేలు,ప్రసాద్ కుమార్ 22 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజురైన చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షుడు బిగుళ్ల విజయ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శివదీక్ష సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన





**వేములవాడ ఫిబ్రవరి 23 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎంతో భక్తిశ్రద్ధలతో మండల దీక్ష స్వీకరించిన శివ స్వాములు అలాగే భక్తులకు తెలియజేయునది ఏమనగా రేపు అనగా సోమవారం 24/02/2025 రోజున ఉదయం 8 గంటలకు స్థానిక భీమేశ్వర ఆలయం నుండి మొదలుకొని పట్టణ పురవీధుల గుండా తిరిగి నటరాజ స్వామి విగ్రహం వరకు నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు శివ దీక్ష సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు చేపూరి రవీందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా శివదీక్ష స్వాములు అలాగే పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు , ఈ కార్యక్రమంలో ట్రస్టు గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, అధ్యక్షులు చేపూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి సామ వీర రమణయ్య , కోశాధికారి రాపల్లి శ్రీధర్ సత్రం నిర్వహణ అధికారి గుంటి కనకయ్య ఇతర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

# డాక్టరేట్ సాధించిన వేములవాడ వాసి సులక్షణ...




**వేములవాడ, ఫిబ్రవరి 23 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
దక్షిణ కాశిగా పేరు గాంచిన వేములవాడ ప్రాంతానికి చెందిన నక్క సులక్షణ ఉస్మానియా యూనివర్శిటీ నుండి గౌరవమైన పీహెచ్డీ పట్టా సాధించారు, హైదరాబాద్ పట్టణం ఆల్వాల్ – వెంకటాపురంలో స్థిరపడి సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న నక్క సులక్షణ 'శ్రీ వేంకటేశ చెంపు ప్రబంధాత్మ విశ్లేషణాత్మక అధ్యయనం' అనే అంశంపై పీహెచ్డీ సాధించగా,ఓయూ సంస్కృత విభాగం డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ కే వరలక్ష్మి అధ్వర్యంలో డాక్టరేట్ పూర్తి చేసుకోవడం తనకు సంతోషంగా ఉందన్నారు. నగరంలోని సంస్కృత కళాశాలలోనే డిగ్రీ వరకూ చదువుకొని అనంతరం ఉస్మానియా యూనివర్శిటీనుండి ఎంఏ, మరియు ఎంఫిల్ సంస్కృతం, పట్టా సాధించడమే కాకుండా నేడు పిహెచ్డీ సాధించడం సంతోషంగా ఉందన్నారు.కాగా శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం లో రిటైర్డ్ సూపరిండెంట్ గా పనిచేసిన నక్క బాలరాజు గారి పుత్రికనే కావడం గమనార్హం. కాగా వారి సోదరుడు ప్రముఖ కవి, జర్నలిస్ట్ ఎన్. రాజేష్ హర్షం వ్యక్తం చేయగా సంస్కృత కళాశాల విద్యార్థి, అధ్యాపక బృందం, పాఠశాల ఉపాధ్యాయులు, డాక్టర్ వీరగోని చైతన్య గౌడ్ ,పట్టణ ప్రముఖులు నక్క సులక్షణకు అభినందనలు తెలియజేసారు.

## కల్వకుర్తిలో నాసిరకపు అమ్ముతున్నవారికినోటీసులు ఇచ్చిన వెటర్నరీ డాక్టర్ నాగరాజు

**ఫిబ్రవరి 23 మన వార్త ప్రతినిధి**
**–కల్వకుర్తిలో మటన్ షాప్ కు పోతున్నారా ? స్టాంపు ఉన్న మాంసం తింటేనే సేఫ్.చూసి కొనండి..**
**–కల్వకుర్తిలో మటన్ దుకాణాలను తనిఖీలు నిర్వహించిన వెటర్నరీ డాక్టర్ నాగరాజు..**
కల్వకుర్తి పట్టణంలోని మటన్ మార్కెట్ లో మహబూబ్ నగర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న మటన్ షాపులపై ఆదివారం వెటర్నరీ డాక్టర్ నాగరాజు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు మటన్ షాపులలో మాంసాన్ని పరిశీలించారు. మహబూబ్ నగర్ చౌరస్తాలో మటన్ విక్రయిస్తున్న రమేష్, నిరంజన్ లు గొర్రె మాంసానికి గొర్రె పొట్టేలు మాంసం అని విక్రయిస్తున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శుభ్రమైన మాంసం అని ముద్ర వేసిన తర్వాతే ప్రజలకు విక్రయించాలని అన్నారు. కబేళాల్లో కోసిన మేకలు గొర్రెల మాంసాన్ని వాటిని దుకాణాల్లో విక్రయించాలి అని తెలిపారు. మాంసం దుకాణాల్లో పరిశుభ్రత పాటించాలని, వ్యర్థాలను దూరంగా పారబోయాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న రెండు షాపులకు నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

## చుక్క లక్ష్మీబాయి పోటి పరీక్షలలోస్టేట్ ర్యాంకులు సాధించిన కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు



**వేములవాడ ఫిబ్రవరి 23 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ చుక్క లక్ష్మీబాయి పోటీ పరీక్షలలో కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు స్టేట్ ర్యాంక్స్ వరుసగా రెండవ ర్యాంకు చిట్ల రితేష్ ఎనిమిదవ తరగతి, ఏడవ ర్యాంకు వాసం శ్రీవల్య 3 వ తరగతి, ఎనిమిదవ ర్యాంకు ముత్యం శాన్వి 5 వ తరగతి, తోమ్మిదవ వ ర్యాంకు మామిండ్ల కృష్ణ తిలక్ 4వ తరగతి,పదవ ర్యాంకు నాంపల్లి శ్రీకరణ్ 9వ తరగతి ర్యాంకులు సాధించారు వీరికి హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో ని ప్రొఫెసర్ రాం రెడ్డి హాలులో ప్రొఫెసర్స్ చేతుల మీదుగా మెమొంటోస్ సర్టిఫికెట్స్ అందజేశారు స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన చెట్ల రితీష్ కుమార్ కు నగదు బహుమతి కూడా అందజేశారు వీరిని కిడ్స్ కాన్వెంట్స్ హై స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా, స్కూల్ టీచర్స్ అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**ఫిబ్రవరి 23 మన వార్త ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పడకల్ గ్రామపంచాయతీ గ్రామానికి చెందిన చౌటి ప్రవీణ్ కరెంట్ షాక్ తో మృతి చెందాడు విషయం బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ తెలంగాణ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు తాజా మాజీ వార్డు మెంబర్ అనిత. ఎల్లయ్య. చౌటి విజయకుమార్. బండగల్ల చందు. చౌటి రవికుమార్, పెంటయ్య, శివగల్ల రవి సతీష్ మహేష్ నరేష్ రమేష్, మల్లేష్ (పండే ),శ్రీశైలం, రాజు, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాల వివాహాలకు అండగా నిలుస్తున్న బెంద్రం...



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలంలోని తెనుగువారిపల్లి గ్రామానికి చెందిన గొడుగు లక్ష్మి-రాజమల్లయ్య కూతురు రవళి-అనిల్ కుమార్ వివాహానికి ఆదివారం రోజున 10వేల రూపాయల విలువగల టేకు మంచాలను బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి అందజేశారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకి ఎల్లప్పుడూ సహాయం అందజేస్తామన్నారు.ఈ సహాయ సేవ శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవ ప్రతినిధులు నాయకులు మేడుదల అనిల్,చల్ల వెంకట్ రెడ్డి,దుర్మిట్ల సుధాకర్,చొప్పరి ఆంజనేయులు బండారి రాజు,గొడుగు పరుశరాములు,నరేష్ నవీన్,సాగర్,పవన్,కళ్యాణ్, భాను,కనకయ్య,రంజిత్,రమేష్,నవీన్,శ్రీనివాస్,స్వామి,చింటూ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రసమయి..



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 23 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎలుక పద్మ-కనకయ్య వారి కూతురు కీర్తి-ప్రశాంతు వివాహా వేడుకలకు ఆదివారం రోజున మానకొండూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బి.ఆర్.ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి



**హుజురాబాద్, ఫిబ్రవరి 23( మన వార్త ప్రతినిధి):**
ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోమున్సిపల్ పరిధిలోని 7వ వార్డు దుర్గ కాలని లో పట్టభద్రుల ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా, పోలింగ్ కేంద్రంలోని బ్యాలెట్ నమూనాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి క్రమ సంఖ్య 2 వద్ద మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పట్టభద్రుల సంక్షేమానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టి పి సి సి ఓ బి సి సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర,ఏడవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆడెపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆది పినిశెట్టి శబ్దం ట్రైలర్

## భయంతో ప్యాంట్‌లు తడిచిపోయేలా ఉందిగా






నటుడు ఆది పినిశెట్టి గురించి తెలుగు ప్రేక్షకులను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సాధారణంగా సెలబ్రిటీ వారసులుగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చినవారు.హీరోగానే సినిమాలు చేయాలనీ కోరుకుంటారు. కానీ, ఆది మాత్రం నటుడిగా మారాలనుకున్నాడు. దర్శకుడు రవిరాజా పినిశెట్టి వారసుడిగా ఆది ఇండస్ట్రీకి పరిచయమయ్యాడు. తెలుగు, తమిళ్ అని తేడా లేకుండా వరుస సినిమాలు చేస్తూ వస్తున్నాడు. ఒకపక్క హీరోగా సినిమాలు చేస్తూనే.. విలన్ గా, సపోర్టివ్ రోల్స్ లో అదరగొడుతున్నాడు.తాజాగా ఆది పినిశెట్టి నటిస్తున్న చిత్రం శబ్దం. అరివళగన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని 7%+% శివ నిర్మిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో ఆది పినిశెట్టి సరసన లక్ష్మీ మీనన్ నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా శబ్దం ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఈ మధ్యకాలంలో హర్రర్ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. ఈసారి ఆది కూడా అదే కథాంశంతో వస్తున్నాడు." ఓ వెయ్యి గబ్బిలాలు చెవిలో అరుస్తున్నట్లు ఉంటుంది డాక్టర్" అని ఒక అమ్మాయి చెప్పే డైలాగ్ తో ట్రైలర్ మొదలయ్యింది. ఇదొక రకమైన ఆడియో హెలోజినేషన్. అందులో వచ్చిన శబ్దం గురించి ఆమె చెప్పిన విధానం చాలా కొత్తగా, విచిత్రంగా అనిపించింది అని డాక్టర్ చెప్పే డైలాగ్ తో సినిమా కథను పరిచయం చేశారు. వ్యూమా అనే పారా నార్మల్ ఇన్వెస్టిగేటర్ గా ఆది కనిపించాడు.ఒక బంగ్లాలో ఒక చిన్నపాప.. శబ్దం ద్వారా ప్రజలను చంపుతూ ఉంటుంది. దాన్ని ఇన్వెస్టిగేట్ చేయడానికి వ్యూమా బంగ్లాలోకి వెళ్లి.. దియా అనే పాపనే ఇదంతా చేస్తుందని తెలుసుకుంటాడు. అసలు దియా ఎవరు.ఆమె వీరిని ఎందుకు చంపుతుంది.శబ్దం ద్వారా దియా ఏం చెప్పాలనుకుంటుంది..అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.ఇప్పటివరకు ఆత్మలు.మనుషుల శరీరాలలోకి ప్రవేశిస్తాయి. కలల ద్వారా కనిపిస్తాయి.గాల్లో కనిపిస్తాయి అని తెలుసు. కానీ, శబ్దం తో కూడా ఆత్మలు మనుషులను చంపేస్తాయి అనే కొత్త కథతో ఈ సినిమా తెరకెక్కింది. ఆది నటించిన వైశాలిలో కూడా ఆత్మ నీటి రూపంలో వచ్చి తనను చంపినవారిపై పగ తీర్చుకుంటుంది. ఇప్పుడు సౌండ్ రూపంలో వచ్చి పగ తీర్చుకుంటుందని చెప్పొచ్చు.ట్రైలర్ లో భయపెట్టే సన్నివేశాలు చాలా ఎక్కువగానే ఉన్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా థమన్ మ్యూజిక్ తో ప్యాంట్ లు తడిసేలా భయపెట్టాడు అని చెప్పొచ్చు. ప్రస్తుతం ఈ ట్రైలర్ నెట్టింట వైరల్ గా మారింది. ఫిబ్రవరి 28 న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ సినిమాతో ఆది ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

ఆది పినిశెట్టి శబ్దం ట్రైలర్..
భయంతో ప్యాంట్‌లు తడిచిపోయేలా ఉందిగా




నటుడు ఆది పినిశెట్టి గురించి తెలుగు ప్రేక్షకులను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సాధారణంగా సెలబ్రిటీ వారసులుగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చినవారు.హీరోగానే సినిమాలు చేయాలనీ కోరుకుంటారు. కానీ, ఆది మాత్రం నటుడిగా మారాలనుకున్నాడు. దర్శకుడు రవిరాజా పినిశెట్టి వారసుడిగా ఆది ఇండస్ట్రీకి పరిచయమయ్యాడు. తెలుగు, తమిళ్ అని తేడా లేకుండా వరుస సినిమాలు చేస్తూ వస్తున్నాడు. ఒకపక్క హీరోగా సినిమాలు చేస్తూనే.. విలన్ గా, సపోర్టివ్ రోల్స్ లో అదరగొడుతున్నాడు.తాజాగా ఆది పినిశెట్టి నటిస్తున్న చిత్రం శబ్దం. అరివళగన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని 7%+% శివ నిర్మిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో ఆది పినిశెట్టి సరసన లక్ష్మీ మీనన్ నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా శబ్దం ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఈ మధ్యకాలంలో హర్రర్ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. ఈసారి ఆది కూడా అదే కథాంశంతో వస్తున్నాడు." ఓ వెయ్యి గబ్బిలాలు చెవిలో అరుస్తున్నట్లు ఉంటుంది డాక్టర్" అని ఒక అమ్మాయి చెప్పే డైలాగ్ తో ట్రైలర్ మొదలయ్యింది. ఇదొక రకమైన ఆడియో హెలోజినేషన్. అందులో వచ్చిన శబ్దం గురించి ఆమె చెప్పిన విధానం చాలా కొత్తగా, విచిత్రంగా అనిపించింది అని డాక్టర్ చెప్పే డైలాగ్ తో సినిమా కథను పరిచయం చేశారు. వ్యూమా అనే పారా నార్మల్ ఇన్వెస్టిగేటర్ గా ఆది కనిపించాడు.ఒక బంగ్లాలో ఒక చిన్నపాప.. శబ్దం ద్వారా ప్రజలను చంపుతూ ఉంటుంది. దాన్ని ఇన్వెస్టిగేట్ చేయడానికి వ్యూమా బంగ్లాలోకి వెళ్లి.. దియా అనే పాపనే ఇదంతా చేస్తుందని తెలుసుకుంటాడు. అసలు దియా ఎవరు.ఆమె వీరిని ఎందుకు చంపుతుంది.శబ్దం ద్వారా దియా ఏం చెప్పాలనుకుంటుంది..అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.ఇప్పటివరకు ఆత్మలు.మనుషుల శరీరాలలోకి ప్రవేశిస్తాయి. కలల ద్వారా కనిపిస్తాయి.గాల్లో కనిపిస్తాయి అని తెలుసు. కానీ, శబ్దం తో కూడా ఆత్మలు మనుషులను చంపేస్తాయి అనే కొత్త కథతో ఈ సినిమా తెరకెక్కింది. ఆది నటించిన వైశాలిలో కూడా ఆత్మ నీటి రూపంలో వచ్చి తనను చంపినవారిపై పగ తీర్చుకుంటుంది. ఇప్పుడు సౌండ్ రూపంలో వచ్చి పగ తీర్చుకుంటుందని చెప్పొచ్చు.ట్రైలర్ లో భయపెట్టే సన్నివేశాలు చాలా ఎక్కువగానే ఉన్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా థమన్ మ్యూజిక్ తో ప్యాంట్ లు తడిసేలా భయపెట్టాడు అని చెప్పొచ్చు. ప్రస్తుతం ఈ ట్రైలర్ నెట్టింట వైరల్ గా మారింది. ఫిబ్రవరి 28 న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ సినిమాతో ఆది ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

# పాకిస్తాన్ పై భారత్ ఘన విజయం

## సెంచరీతో చిలరేగిన విరాట్ కోహ్లీ



**మన వార్త** విరాట్ కోహ్లీ సెంచరీతో చిలరేగడంతో 241 లక్ష్యాన్ని చేదించి. సునాయాసంగా పాకిస్తాన్ పై భారత్ మరో ఘన విజయం సాధించింది. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్-పాకిస్తాన్ మధ్య దుబాయి వేదికగా మ్యాచ్ జరుగుతున్నది. పాకిస్తాన్ ఇన్నింగ్స్ ముగిసింది. 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆల్ అవుట్ అయ్యింది. టీమిండియాకు 242 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాకిస్తాన్ తక్కువ స్కోర్‌కే పరిమితమైంది. పాక్ బాటర్లలో సౌద్ షకీల్, కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, ఖుష్దీల్ షా రాణించడంతో పాక్ ఆ మాత్రం స్కోర్ సాధించగలిగింది. టీమిండియా బౌలర్లలు కుల్దీప్ యాదవ్‌కు మూడు, హర్దీక్ పాండ్యాకు రెండు వికెట్లు, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, హర్షిత్ రాణాకు ఒక వికెట్ దక్కింది.అనంతరం 242 పరుగల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ జట్టు 4 వికెట్లను కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఛేజింగ్‌లో మరోసారి కోహ్లీ సత్తా చాటాడు. సెంచరీతో కోహ్లీ అదరగొట్టాడు. శ్రేయాస్ అయ్యర్ అర్ధరాత్రి సెంచరీతో ఆకట్టుకున్నాడు. శుభ్‌మాన్ గిల్ 46, కెప్టెన్ రోహిత్ శర్మ 20 పరుగులు చేశారు.చాంపియన్ ట్రోఫీలో మరో విజయం తన ఖాతాలో వేసుకుంది భారత్.

